www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 3 డిసెంబర్ 2023 5 ఏలూరు



విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి - చింతలపూడి

విద్యార్థులకు క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో తోడ్పడతాయని చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్థాయి విలువిద్య పోటీలు శనివారం ప్రారంభించారు. ఈ పోటీలకు తూర్పు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల నుంచి 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట వ్యక్తిగత పోటీలు, తదుపరి గ్రూప్ పోటీలు జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గోలి చంద్రశేఖర్ రెడ్డి, చల్లపల్లి మోహన్ రావు పాల్గొనగా, కళాశాల అభివృద్ధి కమిటీ సెక్రటరీ విస్సంపల్లి సుందరరావు, మన్నే వెంకటేశ్వరరావు, రాజేష్ నాయుడు, పవన్ కుమార్, చిక్కాల సుధాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్‌జెకె.నరేంద్ర కుమార్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ పరేషాన్...!

కాగితాలకే పరిమితమైన వీక్లీఆఫ్ - ఖాకీలను తీవ్రంగా వేధిస్తున్న ప్రభుత్వ తీరు

కుటుంబంతో గడిపే సమయం కరువు - మరింత పెరిగిన రాజకీయ ఒత్తిళ్లు

టిఎ, సరెండర్ లీవుల సొమ్ము కోసం ఎదురుచూపులే

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రభుత్వ తీరు పోలీస్ సిబ్బందిని తీవ్రంగా బాధిస్తోంది. ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా రాత్రి పగలు విధులు నిర్వహించే పోలీసుల పట్ల ప్రభుత్వానికి కనీస కనికరం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. పోలీసులకు అమలు చేయాల్సిన కనీస సదుపాయాల్ని ప్రభుత్వం పట్టించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. తాము అధికారంలోకి వస్తే పోలీసులకు వీక్లీఆఫ్ అమలు చేస్తామంటూ వైసిపి ఎన్నికలకు ముందు అట్టహాసంగా ప్రకటించింది. అధికారంలోకొచ్చాక వీక్లీఆఫ్ అమలుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. కానిస్టేబుల్ నుంచి ఎస్ఐ వరకూ వీక్లీఆఫ్ అమలవుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎవరు, ఏ రోజు వీక్లీఆఫ్ తీసుకుంటారో వివరాలు స్టేషన్‌లో ఉంచాలని తెలిపారు. అదంతా ముణ్నాళ్ల ముచ్చటగానే మారిపోయింది. వీక్లీఆఫ్ అనేది కాగితాలకే పరిమితమైంది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కొద్దిరోజులే వీక్లీఆఫ్ అమలైంది. తర్వాత పూర్తిగా పక్కన పెట్టేశారు. ఇప్పుడు పోలీస్ సిబ్బందికి వీక్లీఆఫ్ అనేది అమలు కావడం లేదు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎస్ఐ నుంచి కానిస్టేబుల్ వరకూ దాదాపు మూడు వేల మంది పోలీస్ సిబ్బంది ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. రాజకీయ నాయకుల పర్యటనలు, ఆందోళనలు, తమ స్టేషన్ పరిధిలో జరిగే నేరాల అదుపు వంటి పనులతో తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. కుటుంబంతో గడిపే సమయమనే ఉండటం లేదు. వీక్లీఆఫ్ అమలు చేయాలని పోలీస్ సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ప్రకటించినా ఆచరణలో గాలికొదిలేసింది. దీంతో పోలీస్ సిబ్బందికి వీక్లీఆఫ్ మళ్లీ కలగానే మారిపోయింది. గతంలో పోలీస్ సిబ్బందికి రాజకీయ ఒత్తిళ్లు మరింత పెరిగిన పరిస్థితి ఉంది. పోలీసులకు క్షణం తీరికలేని పరిస్థితి. వీక్లీ ఆఫ్ అమలు జరిగితే వారంలో ఒక్క రోజైనా కుటుంబంతో గడిపే అవకాశం ఉండేది. వీక్లీఆఫ్ అమలు చేయకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా పోలీసులకు అందించాల్సిన సదుపాయాలు కూడా ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బకాయిలు ఇచ్చేదెప్పుడు..

ఎమర్జెన్సీ సర్వీస్‌గా ఉండే పోలీస్ వృత్తిలో సిబ్బందికి కొన్ని సౌకర్యాలు ఉన్నాయి. సరెండర్ లీవ్‌కు సంబంధించి ప్రతి పోలీస్ ఉద్యోగికి జీతంలో బేసిక్‌లో సగం జీతం ఇవ్వాల్సి ఉంటుంది. ఏడాదిలో మూడుసార్లు ఇది వర్తింపజేస్తారు. దీనికి సంబంధించిన బకాయిలు ఏడాదికిపైగా ఉండటంతో సిబ్బంది లబోదిబోమంటున్నారు. ఇవి జిల్లాలవారీగా కొన్నిచోట్ల ఎక్కువ, మరికొన్నిచోట్ల తక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. పోలీస్ సిబ్బంది బందోబస్తు వంటి అనేక కార్యక్రమాలకు వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. దీని నిమిత్తం నెలకు రూ.2,100 వరకూ టిఎ (రవాణా ఖర్చులు) కింద సిబ్బందికి ప్రభుత్వం చెల్లిస్తోంది. ఏడాదికిపైగా టిఎ బిల్లుల బకాయిలు సైతం పేరుకుపోవడంతో సిబ్బంది తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇలా అనేక సమస్యలు పోలీస్ సిబ్బందిని వేధిస్తున్నాయి. 24 గంటలూ నిద్రాహారాలు మాని విధులు నిర్వహించే పోలీసుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని అంతా కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీస్ సిబ్బందికి ఇవ్వాల్సిన బకాయిలు విడుదల చేయడంతోపాటు, వీక్లీఆఫ్ అమలు చేయాలి. అప్పుడే పోలీసులకు ఎంతోకొంత మేలు చేసినట్లవుతుంది.

వరిపైరును ట్రాక్టర్‌పై తరలిస్తున్న రైతులు

ముసురుకున్న 'మిచౌంగ్'

కల్లాల్లో ధాన్యం... పనలపై పైరు

పంటను కాపాడుకునేందుకు రైతులు పరుగులు

ప్రజాశక్తి - ముదినేపల్లి

మిచౌంగ్ తుపాన్ హెచ్చరికతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. శనివారం ఉదయం నుంచి వాతావరణంలో మార్పులు రావడంతో రైతన్నల గుండెల్లో రైళ్లు పరుగెడుతు న్నాయి. దీంతో పనపై ఉన్న పంటను, కల్లాల్లో రాశులపై రోడ్ల వెంబడి ఆరబెట్టి ఉన్న పంటను సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు రైతులు ఉరుకులు పరుగులు పెడుతూ నానావస్థలు పడ్డారు. 10 రోజులు క్రితం మండలంలో వర్షం కురవడంతో ముందుగా కోసిన పంటను ఒడ్డుకు చేర్చేందుకు రైతులు అనేక ఇక్కట్లు పడ్డారు. పది రోజులు గడవక ముందే మళ్లీ తుపాన్ ముంచుతుందని హెచ్చరికలు రావడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రస్తుతం మండలంలో వరికోతలు ముమ్మురంగా సాగుతు న్నాయి. మిషన్‌తో కోసిన ధాన్యాన్ని ట్రాక్టర్‌పై సురక్షిత ప్రాంతాలకు తరలించి రైతులు రక్షణ చర్యలు చేపడు తున్నారు. రాశులపై పరదాలు కప్పుతూ వర్షానికి తడవ కుండా చర్యలు చేపడుతున్నారు. పనలపై ఉన్న వరిని ట్రాక్టర్లపై లోడు చేసుకుని బయటకు తెచ్చి పరదాలు కప్పి వర్షానికి తడవకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఖరీఫ్ సాగు ఆరంభం నుంచి అన్నదాతను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. నిన్నటి వరకు వర్షాభావంతో చేలకు సాగునీరు సక్రమంగా అందక వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ఆయిల్ ఇంజిన్ల సాయంతో రైతులు నీటిని సమాకూర్చుకున్నారు. ఎట్టకేలకు పంట చేతికొచ్చిన సమయంలో తుపాన్ హెచ్చరికలు రైతులను కలవరపెడుతున్నాయి. దీంతో రైతాంగం గుండెల్లో తుపాన్ అలజడి మొదలైంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఎకోసెన్సిటివ్ జోన్‌పై గ్రామసభలు నిర్వహించాలి

5 నుండి 3వ కాంటూరుకు కుదించాలి

కొల్లేరు ప్రజల జీవనోపాధి కాపాడాలి

అఖిలపక్షం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన కలెక్టర్‌కు వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నేతలు

ప్రజాశక్తి - ఏలూరు కల్చరల్

కొల్లేరు ఎకో సెన్సిటివ్ జోన్‌పై గ్రామసభలు నిర్వహించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను కోరారు. ఈ మేరకు ఆయా పార్టీల, సంఘాల నేతలు స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, జనసేన దెందులూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఘంటసాల వెంకటలక్ష్మి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు, ఆమ్‌ఆద్మీ జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలీ, ఎంసిపిఐ (యు) జిల్లా అధ్యక్షులు ఎస్.నాగరాజు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జనసేన మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర వైస్ ఛైర్మన్ మోరు వెంకటనాగరాజు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా ప్రతినిధి తాతపూడి చందు, ఎపి చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించి కొల్లేరు ప్రజల సమస్యలను వివరించారు. ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఐదో కాంటూరు పైన 10 కిలోమీటర్ల వరకు పర్యావరణం పేరుతో 26 నిబంధనలను పెట్టి వేలాది మంది ప్రజల జీవితాలతో చెలగాట మాడుతోందన్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలోని దళితులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదారులు, పేదలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. 2006లో అప్పటి ప్రభుత్వాలు కొల్లేరు ఆపరేషన్ పేరుతో జిరాయతీ, సొసైటీ చెరువులను నాడు ధ్వంసం చేసి కొల్లేరు ప్రజలను అనాథలను చేశారని చెప్పారు. నేడు మళ్లీ పర్యావరణ సున్నిత ప్రదేశం పేరుతో ఐదో కాంటూరుపైన ఉన్న 89 గ్రామాల ప్రజల కొంప కొల్లేరు చేసే నిర్ణయాన్ని అమలు చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొల్లేరు ప్రాంతంలో పేదలు, దళితులు ఇతర ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారని, ప్రభుత్వం ఈ నిర్ణయం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. గ్రామాల్లో సభలు నిర్వహించకుండా, ప్రజలకు అవగహన కల్పించకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలు నష్టపోతారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కంటే పక్షులకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం దుర్మార్గమన్నారు. ప్రజలకు ఫారెస్ట్ డిపార్టుమెంట్, కేంద్ర ప్రభుత్వం వాస్తవ విషయాలు చెప్పి ప్రజాభిప్రాయం సేకరించడం బదులు కేవలం మండల కేంద్రాల్లో కొద్దిమందితో అభిప్రాయ సేకరణ జరిపి ప్రజలకు వ్యతిరేకమైన అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపడం సరికాదన్నారు. కొల్లేరు కాలుష్యాన్ని నివారించడం కోసం గతంలో చేసిన నిర్ణయాలు అమలు కాలేదన్నారు. కొల్లేరును ఐదు నుండి మూడో కాంటూరుకు కుదించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కొల్లేరు చుట్టుపక్కల ఫ్యాక్టరీల నుండి వస్తున్న మురుగు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిపాదిత రెగ్యులేటర్లు నిర్మించాలన్నారు. కొల్లేరులో ఉన్న 22 వేల ఎకరాల ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని కోరారు. ఈ ప్రాంతంలో చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాల వాడకాన్ని ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద ఆ ప్రాంత ప్రజలకు అదనంగా పనులు కల్పించాలన్నారు. దీనిపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

స్వచ్ఛ ఓటర్ల జాబితానే అందరి లక్ష్యం

యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టండి

9లోపు ఓటర్లుగా నమోదుకండి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా ఈ నెల 9వ తేదీలోగా తమ ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కోరారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించడం అందరి లక్ష్యమని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అయినప్పటికీ జనవరి 5న ప్రకటించే తుది ఓటరు జాబితాలో ఓటరుగా ఉండాలంటే తప్పనిసరిగా ఈ నెల 9వ తేదీలోపు అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఈ నెల 2, 3 తేదీల్లో శనివారం, ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, ప్రత్యేక పరిశీలన చేస్తున్నారన్నారు. ఓటరు నమోదుకు సంబంధించి ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ఫారం-6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఓటరుగా నమోదయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంపై రాజకీయ పక్షాల ప్రతినిధులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ఇంకా ఓటరుగా నమోదు చేసుకోకపోతే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. పార్టీరహితంగా ఓటరు నమోదు అవగాహనా కార్యక్రమాల్లో భాగస్వాములై అర్హులను ముఖ్యంగా యువతను ఓటరుగా నమోదు చేసేందుకు చైతన్యపర్చాలని రాజకీయపక్షాల ప్రతినిధులకు ఆయన సూచించారు. ఓటరు నమోదుకు ఈ వారం చాలా కీలకమైందని, ఈ సమయంలో అర్హులంతా ఓటరుగా నమోదు కావాలని, ఆన్‌లైన్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ నాయకుల ప్రతినిధులు దేవరపల్లి రత్నబాబు (బిఎస్‌పి), నెరుసు నెలరాజు (బిజెపి), ఎ.రవి (సిపిఎం), రాజనాల రామ్మోహన్‌రావు (కాంగ్రెస్), ఎస్‌కె.మస్తాన్‌భాషా (ఆమ్ ఆద్మీ), పాలి ప్రసాద్ (టిడిపి), కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో 'తెలుగింటి రుచులు'

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

విభిన్న ఆహార పదార్థాలతో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్

విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని గుర్తించడానికి, నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొం దించడానికి, సామరస్యతను నెలకొల్ప డానికి ఉద్దేశించిన తెలుగింటి రుచుల మేళాను శనివారం మధ్యాహ్నం ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ తరగతుల విద్యార్థులు విభిన్నమైన ఆహార పదార్థాలతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమ ముఖ్య అతిథి కళాశాల సిపిడిసి కార్యదర్శి ఇరదల రఘుబాబు మేళాను ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లోని నిగూఢమైన నైపుణ్యాలు వెలికితీయడానికి, వికాసానికి, వినోదానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలుగింటి రుచుల మేళాలో కళాశాల విద్యార్థులతో పాటు కళాశాల ప్రాంగణంలోని జూనియర్ కళాశాల విద్యార్థులు, హై స్కూల్ విద్యార్థులతో పాటు ఇతరులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో భోదనా సిబ్బంది కె.అజయ్ కుమార్, డాక్టర్ సిహెచ్.ఉదయలక్ష్మి, వి.వెంకట్ రావు పాల్గొన్నారు.

జిల్లా కారాగారాన్ని సందర్శించిన రత్న ప్రసాద్

ఏలూరు అర్బన్: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ జిల్లా కారాగారాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలకు అందించే సౌకర్యాలపైన, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపైన విచారించారు. అలాగే వారికి అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలపైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీయోగ్యమైన కేసులను ఈనెల 9వ తేదిన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మునేశ్వరరావు, జిల్లా కారాగారం సూపరింటెండెంట్ ఆర్‌వి.స్వామి పాల్గొన్నారు.

పోణంగి పాఠశాలలో డిఇఒ తనిఖీలు

విద్యార్థిని అభినందిస్తున్న డిఇఒ

ఏలూరు టౌన్: జిల్లా విద్యాశాఖ అధికారి పులపర్తి శ్యాంసుందర్ ఏలూరు రూరల్ మండలం ఎంపిపిఎస్ పోణంగి పాఠశాలను శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. సంగ్రహణాత్మక మదింపు పరీక్షలు జరుగుచున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా అన్ని తరగతుల సాధన బుక్స్, వర్క్ బుక్స్, కరెక్షన్, తరుల్ ప్రోగ్రాం ప్రోగ్రెస్ కార్డ్స్, విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. టీచర్ అటెండెన్స్ ఆన్లైన్‌లో చూశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, తదనంతరం విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చెప్పిన సమాధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ముస్తఫా అలీ, పాఠశాలకు డోనర్స్ ద్వారా ప్రహరీ గోడ, గేటు, వెనకవైపు ఫెన్సింగ్, కంప్యూటర్స్, ప్రింటర్ మొదలైనవన్నీ సమకూర్చామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడంలో, పాఠశాల మౌలిక అభివృద్ధిలో ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధ శక్తుల పట్ల డిఇఒ హెచ్‌ఎం, ఉపాధ్యాయులను అభినందించారు.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

ఏలూరు రేంజ్ పరిధిలో శాంతి భద్రతలు భేష్

ముదినేపల్లి పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డిఐజి

డిఐజికి పుష్పగుచ్ఛం ఇస్తున్న సిఐ

పజాశక్తి - ముదినేపల్లి

అసాంఘీక శక్తుల పట్ల ఉక్కుపాదం మోపుతూ 6 జిల్లాలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్‌కుమార్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా ముదినేపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఎస్‌పి డి.మేరి ప్రశాంతితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం మోపాలని, కీలక కేసులను గుర్తించి ట్రయల్స్ ద్వారా వేగవంతం చేసి సాక్ష్యాధారాలతో నిరూపించి, నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు సూచించారు. జూదం, అక్రమ మద్యం తయారీపై నిఘా ఉంచాలని, అసాంఘీక కార్యకలాపాలు, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదన్నారు. స్టేషన్ వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ వారికి సేవలందించాలన్నారు. తొలుత పోలీసులు డిఐజికి స్వాగతం పలికి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కైకలూరు సిఐ బి.కృష్ణకుమార్, ఎస్‌ఐ డి.వెంకటకుమార్, వివిధ స్టేషన్‌లకు చెందిన పోలీసు అధికారులు ఉన్నారు.

ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

పోలింగ్ కార్యక్రమ తీరును పరిశీలిస్తున్న ఏలూరు ఆర్‌డిఒ

ప్రజాశక్తి - భీమడోలు

ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలోని 214 పోలింగ్ కేంద్రాల వద్ద శని, ఆదివారాలలో బిఎల్‌ఒల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ సేవలను వినియోగించుకోవాలని ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలి కోరారు. శనివారం ఆయన భీమడోలు మండల పర్యటనలో భాగంగా భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు 91, 92, 93, 94 వద్ద కొనసాగుతున్న కార్యక్రమ సేవలను పరిశీలించారు. ఇదే క్రమంలో భీమడోలు గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ పిల్లలతో మమేకమై వారితో మాట్లాడారు. నిర్వాహకుల ద్వారా వారికి అందుతున్న సేవలు, ఇతర అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువను తెలుసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై దరఖాస్తులు, అభ్యంతరాలను డిసెంబర్ 9వ తేదీలోగా తెలియజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదై జాబితాలో వారి వివరాలు ఉండేవిధంగా బాధ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు డిప్యూటీ తహశీల్దార్ షంషుద్దీన్, గ్రామ రెవెన్యూ అధికారులు సాల్మన్ రాజు, వినయ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

జాతీయస్థాయి సైన్స్ పోటీలకు ఎంపిక పట్ల హర్షం

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అభినందించారు. ఉంగుటూరు మండలం కైకరం జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని నెరుసు సుమలత, 8వ తరగతి విద్యార్థి పొడుగు రామ్ చరణ్ సాయిలను కలెక్టర్ అభినందించారు. పూనాతి జాన్ ఉపాధ్యాయుని సహకారంతో రూపొందించిన తాటిచెట్టుల తోట-ఒక భవిష్యత్ నూతన వ్యవసాయ విధానం అనే ప్రాజెక్ట్ జాతీయస్థాయికి ఎంపిక కాబడింది. రాష్ట్రం నుంచి మొత్తం 17 ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక కాబడగా, మన జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ తాటిచెట్టు ద్వారా వచ్చే ఉప పదార్థాలతో ప్రస్తుతం తయారు చేస్తున్న ఉత్పుత్తులకు ధీటుగా నాణ్యమైన ఆహార ఉత్పత్తులను తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ పి.శ్యామ్ సుందర్, ఎపి కాస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్.రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.ప్రసాదరావు, సైన్స్ ఉపాధ్యాయులు కె.జాన్, సహిత విద్యా కో-ఆర్డినేటర్ వి.భాస్కరరావు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజన' కాంట్రాక్టర్ తొలగింపు : డిఇఒ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

స్థానిక జెడ్‌పిహెచ్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సరుకులు దారి మళ్లింపు సంఘటనపై ఏజెన్సీ కాంట్రాక్టర్‌ను తొలగించామని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శ్యాంసుందర్ తెలిపారు. శనివారం జెడ్‌పిహెచ్ బాలుర పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ఇటీవల పాఠశాలలో విద్యార్థులకు కేటాయించిన మధ్యాహ్న భోజనం సరుకులు దారి మళ్లింపుపై విచారణ జరిపామన్నారు. రెండుసార్లు విచారణ జరిపిన అనంతరం అవకతవకలు జరిగినట్టు గుర్తించామని, ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఏజెన్సీ కాంట్రాక్టర్ సుబ్బారావును తొలగించినట్లు తెలిపారు. త్వరలో మరో కాంట్రాక్టర్‌కు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎటువంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని ఆయన తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, దీనికి పూర్తి బాధ్యత హెచ్‌ఎం, ఇబ్బంది వహించాలని తెలిపారు. అలాగే గతంలో పాఠశాల విద్యార్థులను పోలీస్ స్టేషన్‌కు తరలించిన సంఘటనపై హెచ్‌ఎం జగ్గారావును బదిలీ చేసినప్పటికీ, విచారణ కొనసాగుతుందన్నారు. ఈ విషయమై తుది విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని తెలిపారు.

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి : పదవ తరగతిలో అధిక శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యాంసుందర్ తెలిపారు. ఈ నేపథ్యంలో విజయకేతనం ప్రత్యేక పుస్తకం ద్వారా చదువులో వెనుకబడిన విద్యార్థులను కూడా ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు.

ఈనెల 21కి నాడు-నేడు పనులు పూర్తి : ఈనెల 21వ తేదీ నాటికి నాడు-నేడు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని డిఇఒ శ్యాంసుందర్ తెలిపారు. ఇప్పటికే సుమారు 80 శాతం వరకు పనులు ముందుకెళుతున్నాయన్నారు. జిల్లాకు మరో రూ.8 కోట్ల నాడు-నేడు నిధులు రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు బి.రాముడు, రాములు, డివైఇఒ రామన్న దొర, హెచ్‌ఎం లోవ కుమారి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తుపాన్ ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

జీలుగుమిల్లిలో ధాన్యాన్ని భద్రపరుస్తున్న రైతులు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి తుపాన్‌గా మారే నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కె.గంగాధర్ తెలిపారు. సార్వా సీజన్‌లో మండలంలో మొత్తం సుమారుగా 2,700 ఎకరాలలో వరిసాగు చేశారన్నారు. ఇప్పటికే 1,200 ఎకరాల్లో కోతలు కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వేరే కేంద్రాల ద్వారా అమ్మకాలు జరిపినట్లు వివరించారు. ఇంకా 1,600 ఎకరాల్లో పంటను కోయాల్సి ఉందన్నారు. తుఫాన్ నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

టి.నరసాపురం : తుఫాను ప్రభావంతో వాతావరణంలో మార్పులు కారణంగా రైతులు వరి కోతలను 3, 4 రోజులు వాయిదా వేయడం మంచిదని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.ముత్యాలరావు తెలిపారు. శనివారం మండలంలోని ఎపిగుంట, తిరుమలదేవిపేట గ్రామాల్లో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 2,600 ఎకరాలలో రైతులు వరి పంట సాగు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం కోతలు మొదలయ్యాయని తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా వరికోతలు వాయిదా వెయ్యాలన్నారు. ఇప్పటికే కోతలు కోసి ధాన్యం కల్లాలపై నిల్వ ఉంటే ధాన్యం సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పనలను కట్టలు కట్టి కుప్పలుగా వేసి తడవకుండా కాపాడుకోవాలన్నారు. ఏదైనా కారణంలో వరి పనలు తడిస్తే, మొలక రాకుండా 5 శాతం ఉప్పు నీటిలో కలిపి పిచికారి చెయ్యాలని తెలియజేశారు.

గ్రామాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

గ్రామాభివృద్ధికి సహకరిస్తామని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్డి మేఘలాదేవి తెలిపారు. మండలంలో పాత పరంపుడి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి వెళ్లిన ఆమెకు స్థానికులు పలు సమస్యలను తెలియజేశారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో ఆమె మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించారు. గ్రామంలో ఉన్న వీధులలో కూర్చోవడానికి సిమెంటు బెంచీలను ఆమె బహూకరించారు. గ్రామంలో రోడ్ల సమస్య కూడా ఎక్కువగా ఉండడంతో, సీసీ రోడ్ల ఏర్పాటుకు టిడిపి తరఫున పోరాడి రోడ్లు వేస్తామని ఆమె పేర్కొన్నారు. బెంచీలను బహూకరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దొడ్డపనేని దుర్గాదేవి, కొత్త రమ, మహిళలు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో బెంచీలు బహూకరించిన మేఘలాదేవి

ముసునూరు: జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో జిమ్మిక్కులు చేస్తూ మరలా అధికారంలోకి వచ్చి ప్రజల్ని మోసం చేద్దామనే ఆలోచనలో ఉన్నారని టిడిపి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరులో శనివారం బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె రఘుబాబు, సర్పంచ్ కొండేటి విజయలక్ష్మి బాబీ, గద్దల సుహాసిని మోహన్ రావు, మెరదపల్లి సురేంద్ర పాల్గొన్నారు.

కలిదిండి: మండలంలోని పెదలంకలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా తిరుగుతూ టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. టిడిపి మచిలీపట్నం రాష్ట్ర టిడిపి బిసి సెల్ కార్యదర్శి అల్లూరి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు పరిమేళ్ల సదాశివరావు, నాయకులు దున్న భోగేశ్వరరావు, ఎ.వెంకటాచలం, పోకల వెంకటేశ్వరరావు, ముద్దం పాండురంగారావు, ఇమ్మానేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రతా చర్యలు చేపట్టాలి

కామవరపుకోట: విద్యుత్ భద్రతా చర్యలను ప్రతి ఒక్కరూ చేపట్టాలని డివిజన్ ఎలక్ట్రికల్ డిఇఇ శ్రీనివాసరావు సూచించారు. ప్రతినెల రెండవ తేదీన నిర్వహించే విద్యుత్ భద్రతా దినోత్సవాన్ని కామవరపుకోట బస్టాండ్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఇ మాట్లాడుతూ వినియోగదారులు, సిబ్బంది విద్యుత్‌పై భద్రతా ప్రమాణాలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 24 గంటల పాటు 1912కు సమాచారం అందజేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ ఎ.హెచ్.హర్షవర్ధన్‌రావు, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదవాలి : ఎంపిపి

చింతలపూడి: విద్యార్థులు బాగా చదివి గొప్ప స్థాయికి రావాలని ఎంపిపి రాంబాబు సూచించారు. చింతలపూడి మండలం మల్లయగూడెం మెయిన్ స్కూల్‌ను ఎంపిడిఒ, మండలాభివృద్ధి కలిసి ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్న ఈ స్థాయికి ఎదిగానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

9, 10 తేదీల్లో ఎఐటియుసి ప్రథమ మహాసభ

ఏలూరు అర్బన్: ఎఐటియుసి జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 9, 10 తేదీలలో ఏలూరులో జరుగుతుందని, మహాసభకు ఎఐటియుసి అనుబంధ ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు సుమారు 500 మంది హాజరవుతున్నారని ఎఐటియుసి జిల్లా నాయకులు కె.కృష్ణమాచార్యులు, బండి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం స్వర్ణ భవనంలో ఎఐటియుసి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రయివేటీకరణ విధానాలపై, కార్మిక చట్టాల మార్పు అంశంపై మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, డి.లక్ష్మణ్ మూర్తి, పుప్పాల కన్నబాబు పాల్గొన్నారు.

'వైసిపి వల్ల రాష్ట్రం పరువు పోతుంది'

ఏలూరు అర్బన్: వైసిపికి చెందిన సైకోల వల్ల రాష్ట్రంలో, దేశంలోనే కాకా విదేశాల్లో కూడా రాష్ట్రం పరువు పోతుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. జిల్లా టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా వినుకొండ మండలం చికటిగోనిపాలెంకు చెందిన ఎంపిటిసి సత్తారు పుష్పారెడ్డి కొడుకు వైసిపి నాయకుడైన సత్తారు వెంకటేష్ రెడ్డి, అతని మిత్రులు శ్రవణ్ వర్మ, నిఖిల్ వర్మలతో కలిసి ఒక పేద విద్యార్థికి అమెరికాలో ఉన్నత చదువు, ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి చిత్ర హింసలు పెట్టడం అత్యంత దారుణమన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన విజయం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్టీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, గౌడ సాధికార కన్వీనర్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

త్వరలో మ్యాంగోపాల్స్ యూనిట్ ఏర్పాటు

నూజివీడు రూరల్: నూజివీడులోని సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మామిడి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ మామిడి రైతులకు మహర్దశ రానున్నట్లు తెలిపారు. అతి త్వరలో మ్యాంగోపాల్ప్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు, అంతేకాక మామిడి రైతులకు గిట్టుబాటు ధరలు అందించడం కూడా తమ లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, మామిడి రైతులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ వద్ద నిరంతర గస్తీ

జీలుగుమిల్లి: ఫారెస్ట్ చెక్ పోస్ట్‌ల వద్ద సిబ్బంది నిరంతరం గస్తీ ఉండాలని సబ్ డిఎఫ్ఒ వెంకట సుబ్బయ్య సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలో వున్న అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను ఆయన సందర్శించారు. చెక్ పోస్ట్‌లోని రికార్డ్‌లను పరిశీలించారు. అనుమతులు లేకుండా వెళ్లే మారు జాతి కలపను సరిహద్దు దాటకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ అధికారి మారేశ్, సిబ్బంది రహమాత్ పాల్గొన్నారు.

పోలవరంలో హౌసింగ్ డే

పోలవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.శ్రీను అధ్యక్షతన శుక్రవారం హౌసింగ్ మెగా కంప్లీషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో మంజూరైన ఇళ్ల నిర్మాణం ప్రారంభమై వివిధ దశల్లో ఉన్న ఇళ్లను జనవరి నెల ఆఖరి కల్లా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, పోలవరం హౌసింగ్ డిఇఇ బి.సువర్ణ రాజు, ఐటిడిఎ ఎఇ రామారావు, ఎంపిడిఒ జి.శ్రీను, పోలవరం హౌసింగ్ ఎఇ రమణ రావు పాల్గొన్నారు.

వృద్ధ కళాకారులకు పెన్షన్ రూ.7 వేలు ఇవ్వాలి

టి.నరసాపురం: వృద్ధ కళాకారులకు పెన్షన్ రూ.7 వేలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ టివిఎస్ రాజు, సీనియర్ బుర్ర కథ కళాకారులు వీరమళ్ల సత్యనారాయణలు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికి, వృద్ధ కళాకారులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే వృద్ధ కళాకారులు వృద్ధాప్యంలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వృద్ధ కళాకారులను ఆదుకోవాలని కోరారు.

నిర్మాణ పనుల పరిశీలన

కలిదిండి :మండలంలోని కోరుకొల్లులో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్మాణం జరుగుతున్న రామాలయం నుంచి వాటర్ ట్యాంక్ వరకు సీసీ డ్రైన్, 7వ వార్డు బ్రాహ్మణ వీధిలో సీసీ రోడ్డు, ఎస్‌సి కాలనీలో సీసీ రోడ్డు పనులను ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు పరిశీలించారు. సీసీ రోడ్లు పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చన్నంశెట్టి కృష్ణ, వలవల ప్రసాద్, పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

'మానవత' సేవలు విస్తరించాలి

ప్రజాశక్తి - భీమడోలు

స్వచ్ఛంద సంస్థ మానవత సేవలు మరింతగా విస్తరించేందుకు కృషి చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి కోరారు. స్థానిక మానవత శాఖ ఆధ్వర్యంలో సంస్థ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని శనివారం భీమడోలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రామచంద్రారెడ్డి జిల్లా పరిధిలో నూతనంగా ఎంపికైన వివిధ విభాగాలు, శాఖల బాధ్యులకు సంస్థ సేవలు మరింతగా విస్తరించేందుకు చేపట్టవలసిన చర్యలు, విధి విధానాలు, ఇతర అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు కాలాన్ని దృష్టిలో ఉంచుకొని యువతకు మానవత కార్యవర్గంలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సీనియర్లుగా కొనసాగుతున్న సభ్యులు వారికి దిశా, దశ నిర్దేశాలు చేయాలని సూచించారు. ఇదే క్రమంలో మానవత సభ్యులుగా చేరేందుకు ఆసక్తి కనపరిచిన వారిలో సేవా దృక్పథం, విలువల పట్ల నమ్మకం, అవగాహన ఇతర అంశాల ప్రాతిపదికన సభ్యులుగా చేర్చుకోనే క్రమంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వివిధ శాఖల బాధ్యులు ప్రతి ఒక్క సభ్యునికి సంస్థ చేపడుతున్న వివిధ సేవల గురించి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధ్యులకు ముఖ్యమైన అంశాలపై వివరాలను పూర్తిస్థాయిలో అందజేసి వారి సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భీమడోలుకు చెందిన జి.ఆదిలక్ష్మి, జి.భాను ప్రకాష్ సంయుక్తంగా శాఖకు నూతన ఫ్రీజర్ సమకూర్చేందుకు అవసరమైన రూ.75 వేలను సంస్థ వ్యవస్థాపకుల సమక్షంలో జిల్లా కోఆర్డినేటర్ ఆర్.గంగాధరరావుకు మానవత భీమడోలు శాఖ ఛైర్మన్ గుళ్ల నూకరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు టి.మోహనరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు, అప్పక రాంబాబు పాల్గొన్నారు.

విరాళాన్ని అందిస్తున్న దాతలు

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - చింతలపూడి

నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలని చింతలపూడి ఎంఇఒ-2 కిరణ్ బాబు అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతానగరంలో మనబడి, నాడు-నేడు అదనపు తరగతి గదుల నిర్మాణ సెంట్రింగ్, రాడ్ బిల్డింగ్ పనులు పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల బాధ్యత గురుతరమైంది : ఎంఎల్‌ఎ

ఏలూరు: ప్రజలకు, ప్రభుత్వానికి వారధి వంటి మీడియాలో జర్నలిస్టుల బాధ్యత గురుతరమైందని మాజీ డిప్యూటీ సిఎం, ఏలూరు ఎంఎల్‌ఎ ఆళ్ల నాని అన్నారు. ఎపి డబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం స్థానిక కలెక్టరేట్ సమీపంలోని గిరిజన భవన్‌లో జరగనున్న సందర్భంగా శనివారం ఫెడరేషన్ ప్రతినిధులు నానీని, ముఖ్య నేతలను కలిసి సమావేశానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల నాని, రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఉభయ జిల్లాల జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, దెందులూరు ఎంఎల్‌ఎ అబ్బయ్య చౌదరి, చింతలపూడి ఎంఎల్‌ఎ విఆర్ ఎలీజా, పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజు, నూజివీడు ఎంఎల్‌ఎ మేకా ప్రతాప అప్పారావు జిల్లాలోని మిగతా ఎంఎల్‌ఎలు అందరూ విచ్చేయనున్నారని ఫెడరేషన్ నాయకులు వెల్లడించారు.

15 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు : డిఇ

జంగారెడ్డిగూడెం: పట్టణంలో విద్యుత్ ఓల్టేజీ సమస్య పరిష్కారానికి 15 నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు అయ్యాయని డిఇ యు.సుబ్బారావు తెలిపారు. ఆర్‌డిఎస్‌ఎస్ కేంద్ర ప్రభుత్వ పథకంలో సుమారు కోటి రూపాయల విలువైన 15 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే బైనేరు సమీపంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో కోటి రూపాయల విలువైన పిటిఆర్‌ను ఏర్పాటు, పట్టణంలో రెండవ లెవెన్ కెవి లైన్ అదనంగా నిర్మాణం చేయడానికి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. రానున్న వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికాబద్ధంగా మరమ్మతులు వేగవంతం చేస్తున్నామన్నారు. విద్యుత్ సమస్యలపై ప్రజలు ఆ ప్రాంత లైన్ మాన్‌లను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు.

నేడు నూతన భవనాలు ప్రారంభం

టి.నరసాపురం: మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో ఈనెల 3వ తేదీన ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, పోలవరం ఎంఎల్‌ఎ తెల్లం బాలరాజుల చేతుల మీదుగా నూతన సచివాలయం, విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలు ప్రారంభిస్తారని జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్య నారాయణ రాజు శనివారం విలేఖరులకు తెలిపారు. ఆయా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసిపి కార్యకర్తలు ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కొప్పుల వెలమ అభ్యున్నతికి కృషి : ఎంఎల్‌ఎ

సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

కొప్పుల వెలమ సంఘీయుల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ ఆళ్ల నాని పేర్కొన్నారు. ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్‌లో రామన్న కోనేరు పక్కన కొప్పుల వెలమ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆళ్ల నాని, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎంపీ కోటగిరి శ్రీధర్, పలువురు ఎంఎల్‌ఎలు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ కొప్పుల వెలమల చిరకాల స్వప్నం సాకారం అవుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలు బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తే నేడు వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో బిసిలకు పెద్ద పీట వేసి సముచిత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గతంలో 136 బిసి కులాలకు కలిపి ఒకే కార్పొరేషన్ ఉండేదని, వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే బిసి ఉప కులాలన్నింటికీ ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి, వారి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు, రాజకీయ ప్రాధాన్యత ఇచ్చి గౌరవించిన వైసిపికి కొప్పుల వెలమ సంఘీయులు అండగా ఉండాలని కోరారు. బిసి సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాద రావు మాట్లాడుతూ కొప్పుల వెలమ సంఘానికి సుమారు రూ.2 కోట్ల విలువైన స్థలాన్ని మంజూరు చేసి, మౌలిక సదుపాయాలు కల్పించిన ఆళ్ల నానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కోటగిరి శ్రీధర్, జెడ్‌పి ఛైర్మన్ ఘంటా పద్మశ్రీ, నగర మేయర్ షేక్ నూర్జహాన్, నూజివీడు ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరావు, ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ

వికలాంగులకు న్యాయ సహాయం అందిస్తాం

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సామయ్య

ప్రజాశక్తి - చింతలపూడి

వికలాంగులకు ఆస్తులలో, ఇతర ఇబ్బందులు వున్నట్లయితే వారికి న్యాయ సహాయం అందించడం జరుగుతుందని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సామయ్య అన్నారు. చింతలపూడి పట్టణంలో విజేత జూనియర్ కళాశాలలో శనివారం వికలాంగుల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సులో వికలాంగుల చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులను చులకనగా చూడకూడదని, వారిని ఆదరించి సహాయ, సహకారాలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం శారీరక వికలాంగులకు పెన్షన్లు, రాయితీలు, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్స్ అందిస్తుందని తెలిపారు. అనంతరం సిఐ ఎంవిఎస్ మల్లేశ్వర రావు మాట్లాడుతూ పిల్లలు ఆకర్షణలకు, ప్రేమలకు దూరంగా ఉండాలన్నారు. వారికి ఫోక్సో చట్టం గురించి తెలియజేశారు. అనంతరం న్యాయవాది దుర్గ పిల్లలకు బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు వాటి అనర్థాలు వెల్లడించి పద్నాలుగు సంవత్సరాల లోపు పిల్లలు అందరూ చదువుకోవాలని సూచించారు. అనంతరం ఉమర్ ఫరూక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డేవిడ్ రాజు, దుర్గ భవాని, చైతన్య పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సామయ్య

పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారు చేయాలి

సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఓటర్ల లిస్టులో వున్న మరణించిన వారి పేర్లు తొలగించటంతో పాటు, గ్రామాలను విడిచి వెళ్లినవారి వివరాలు పూర్తిగా సేకరించి ఎటువంటి తప్పులకు చోటు లేకుండా పారదర్శకంగా ఓటర్ల లిస్టులను తయారు చేయాలని నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండల పరిధిలోని బొద్దనపల్లి, చిన్నాగిరిపల్లి, ఈదులగూడెం గ్రామాలలో పర్యటించి ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

పెదపాడు: కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు పెదపాడు గ్రామ పంచాయతీ పరిధిలో కొత్త ఓటర్స్ నమోదు ప్రక్రియ, బూత్ లెవెల్ అధికారులతో, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్షా నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ తెలిపారు. సమీక్షలో తహశీల్దార్ జి.విజయకుమార్, ఎంపిడిఒ సూర్యకుమార్, ఎఎస్ఒ ఆదినారాయణ, విఆర్ఓ కోటేశ్వరరావు, కార్యదర్శి వినోద్ కుమార్ ఉన్నారు. డిపిఒ ఆధ్వర్యంలో ఓటు నమోదుపై పెదపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేస్తి, అవగాహన కల్పించారు.

చింతలపూడి: ఓటర్ల జాబితాలో తమ పేరు ఉన్నదీ లేనిది చూసుకోవాలని, ఏదైనా లోటుపాట్లు ఉంటే ఈనెల 2, 3 తేదీలలో జరిగే ప్రత్యేక కాంపైనింగ్‌లో సంబంధిత పోలింగ్ బూత్‌లో ఫిర్యాదు చే యవచ్చునని చిం తలపూడి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.గీతాంజలి తెలి పారు. శనివారం ఆయన మండలంలో పర్యటించి అనేక పోలింగ్ కేంద్రాలను ప రిశీలించారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లు సవరించాలని, అర్హులైన వారు తమ పేర్లను జాబితాలో చేర్చుకోవడం వంటి ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్లు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తహశీల్దార్ శేఖర్, డిప్యూటీ తహశీల్దారు షకీలునిసా, మున్సిపల్ కమిషనర్ ఎం.రాంబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్: నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద బూత్ లెవెల్ అధికారుల సమక్షంలో ఓటర్ల తొలగింపు చేర్పులు, మార్పులు చేయడం జరుగుతుందని సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 3, 4 తేదీలలో ఈ కార్యక్రమం చేప డతామని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలింగ్ స్టేషన్‌ల వద్ద అర్హులైన వారి ఓట్లను నమోదు చేస్తారన్నారు.

జీలుగుమిల్లి: పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ జి.సుందర్ సింగ్ తెలిపారు. శనివారం మండలం వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా మొత్తం 32 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా మండలంలో 185 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణ, విఆర్‌ఒలు, అసిస్టెంట్ పోసమ్మ పాల్గొన్నారు.

పోలవరం: ఓటర్లుగా నమోదు కాని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఈనెల 2, 3 తేదీల్లో మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని పోలవరం ఎంపిడిఒ జి.శ్రీను కోరారు. మండలంలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ అర్హత కలిగి ఇంకా ఓటర్లుగా నమోదు కాని వారికోసం మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక కాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్‌ఎన్‌డి పేటలో పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాటు చేసిన ఓటర్ల నమోదు కేంద్రాలను జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ కె.అద్దయ్య శనివారం పరిశీలించారు. అర్హులైన వారు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఆయన వెంట పోలవరం ఇన్‌ఛార్జి ఎంఆర్‌ఒ పి.నాగమణి, విఆర్‌ఒలు ఆకాష్, ముక్కారెడ్డి ఉన్నారు.


ఆగిరిపల్లిలో ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

లంచం ఇవ్వలేదని షెడ్డు కూల్చేశారు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

బతుకు దెరువు కోసం చిన్న రేకుల షెడ్డు నిర్మించుకొని కూరగాయల వ్యాపారం పెట్టుకొని జీవిద్దాం అంటే అనుమతి కోసం స్థానిక కార్పొరేటర్ లక్ష రూపాయలు లంచం అడిగిన సంఘటన ఏలూరు నియోజకవర్గం చెంచు కాలనీలో జరిగింది. వివరాల్లోకి వెళితే బాధితురాలి కథనం ప్రకారం ఏలూరు నియోజవర్గం చెంచు కాలనీలో నివాసం ఉంటున్న గిడుతూరి పద్మ బతుకు తెరువు కోసం ఇంటి వద్ద చిన్న కూరగాయల వ్యాపారం చేసుకుందాం అని చిన్న రేకుల షెడ్డు నిర్మించుకుంది. అయితే వైసిపికి చెందిన 5వ డివిజన్ కార్పొరేటర్ జైకర్ తన అనుచరులతో వచ్చి ఆ షెడ్డును పడగొట్టినట్లు బాధితురాలు తెలిపింది. తన భర్త మరణించిన తరుణంలో ఉపాధి కోసం చిన్న కూరగాయల వ్యాపారం కొరకు దుకాణాన్ని ఏర్పాటు చేస్తుంటే దౌర్జన్యంగా వారి అనుచరులతో వచ్చి కట్టిన నిర్మాణాన్ని కూల్చి వేశారనీ, రూ.లక్ష ఇస్తేనే షెడ్డు వేసుకునేందుకు అనుమతి ఇస్తామని కార్పొరేటర్ చెప్పినట్టు బాధితురాలు ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఏలూరు జనసేన ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, టిడిపి రాష్ట్ర నాయకులు దాసరి ఆంజనేయులు అక్కడికి చేరుకుని ఈ దురాగతాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. కక్షపూర్వకంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఆమెపై దుర్భాషలాడి తన సహచరులతో ఆమెపై దౌర్జన్యం చేశారని ఆమె తెలియజేశారు.

బాధితురాలిని పరామర్శిస్తున్న టిడిపి, జనసేన నేతలు

వికలాంగుల సంక్షేమానికి 'కోనే' కృషి ఎనలేనిది

నేడు అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కైకరం గ్రామానికి చెందిన కోనే వీర వెంకట సత్యనారాయణ రెండు దశాబ్దాలు పాటు వికలాంగులకు ఎనలేని సేవ చేస్తున్నారు. వారికి కావలసిన ఉపకరణాలు, సదరం సర్టిఫికెట్స్, బస్సు పాస్, కృత్రిమ కాళ్లు, చేతులు తన తోటి వికలాంగులకు అందించడంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన వికలాంగులకే కాక వృద్ధులకు, అనాధలకు, పేదవారికి దుప్పట్లు పంపిణీ, వస్త్రాలు, సామాగ్రిని అందించేవారు. 2008లో ఫిజికల్లీ ఛాలెంజర్ పర్సన్స్ అసోసియేషన్ స్థాపించి అంచెలంచెలుగా దివ్యాంగ్ మహా సంఘటన జిల్లా ఉపాధ్యక్షుడుగా, అధ్యక్షుడిగాను పనిచేసి ప్రస్తుతం దివ్యాంగ్ మహా సంఘటన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేయుచున్నారు. 2017 నుంచి నేషనల్ ట్రస్ట్ యాక్ట్ లోకల్ కమిటీ మెంబర్ గాను, ఏలూరు జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ ఫుడ్ కమిటీ సభ్యులు గాను, మండల మానవతా సహాయ కార్యదర్శి గాను ఆయన సేవలు అందించుచున్నారు. ఆయన చేసిన సేవలు గుర్తింపుగా 2017లో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అవార్డు ఇచ్చి సత్కరించింది.

కోనేను సత్కరిస్తున్న ప్రముఖులు

పంగిడిగూడెంలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని గ్రామ సర్పంచి కోట వెంకటేశ్వరరావు, స్థానిక వైసిపి నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు. శనివారం జరిగిన సచివాలయ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు కనిపించకపోవడం ఆసక్తికరంగా మారింది. మా సచివాలయాన్ని మేమే ప్రారంభించుకున్నామనే భావనతో స్థానికులు ముందుకు రావడంతో పంగిడిగూడెంలో రాజకీయ రగడ ప్రారంభమైందని పలువురు భావిస్తున్నారు. రానున్న ఎన్నికలపై ఇటువంటి సంఘటనలు ప్రభావం చూపుతాయని రాజకీయ ప్రముఖులు చర్చించు కుంటున్నారు.

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, కటారి నగర్, డోర్ నెం. 19-20-5, సంకా వాసవి సత్య వినేష్, S/o. వీర వెంకట నాగేశ్వరరావు అను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం. **V2598557.** ది. 22-11-2023వ తేదీన నా ఇంటి వద్ద నుండి తాలూకా ఆఫీసు వద్ద గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీసుకొను నిమిత్తం మోటారు సైకిల్‌పై వచ్చుచుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు ఉన్న కవర్ పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

సంకా వాసవి సత్య వినేష్
S/o. వీర వెంకట నాగేశ్వరరావు
డోర్ నెం. 19-20-5, కటారి నగర్
భీమవరం, ప.గో.జిల్లా
సెల్: 83285 89788

మహారాజశ్రీ గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా
ఐ.ఎ. నెం. 623/2022 ఇన్
ఒ.ఎస్. 45/2017

Between:
PETITIONERS/ DEFENDANTS:
1. BASF India Ltd., Regd. Office at the Capital, 'A' Wing, 1204-C, 12th Floor, Plot No. C-70, 'G' Block Bandra Kurla Complex, Bandra (East) Mumbai 400051. Rep. by its athorized signatory Tejal Bhavin Panchamia, W/o. Bhavin Vinod Panchamia, aged 42 years, Manater Legal.
2. Ashok John Kosky, S/o. late E.J.Koshy, aged 45 years, Employee, C/o. The Capital, 'A' Wing, 1204-C, 12th Floor, Plot No. C-70, 'G' Block, Bandra Kurla Complex, Bandra (East) Mumbai 400051.

RESPONDENT/ PLAINTIFF:
Jagarlamudi Ramprasad, S/o. Nageswara Rao, Hindu, Male, aged 41 years, R/o. D.No. 2-15, Kamavarapukota Village and Mandal, W.G.Dist.,

పై నెంబరు ఐ.ఎ.లో గల దావాలో మీరు అనగా జాగర్లమూడి రామ్‌ప్రసాద్ గారు రెస్పాండెంట్ అయివున్నారు. మీకు కోర్టు వారు ఎన్నిమార్లు నోటీస్లు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ది. **28-12-2023వ తేదీన మీరు గాని, లేక మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు** కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ సంజాయిషీ తెలుపుకొనగలరు. లేని ఎడల మీ పరోక్షంలో పై నెంబరు గల ఐ.ఎ. తీర్మానించబడును.

యస్.రఘురామ్
యమ్.ప్రభాకర్
పి.కె.డి.భవాని, అడ్వకేట్స్, ఏలూరు
సెల్: 8520811119, 9440114136

మహారాజశ్రీ గౌరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా
ఐ.ఎ. నెం. 622/2022 ఇన్
ఒ.ఎస్. 45/2017

Between:
PETITIONERS/ DEFENDANTS:
1. BASF India Ltd., Regd. Office at the Capital, 'A' Wing, 1204-C, 12th Floor, Plot No. C-70, 'G' Block Bandra Kurla Complex, Bandra (East) Mumbai 400051. Rep. by its athorized signatory Tejal Bhavin Panchamia, W/o. Bhavin Vinod Panchamia, aged 42 years, Manater Legal.
2. Ashok John Kosky, S/o. late E.J.Koshy, aged 45 years, Employee, C/o. The Capital, 'A' Wing, 1204-C, 12th Floor, Plot No. C-70, 'G' Block, Bandra Kurla Complex, Bandra (East) Mumbai 400051.

RESPONDENT/ PLAINTIFF:
Jagarlamudi Ramprasad, S/o. Nageswara Rao, Hindu, Male, aged 41 years, R/o. D.No. 2-15, Kamavarapukota Village and Mandal, W.G.Dist.,

పై నెంబరు ఐ.ఎ.లో గల దావాలో మీరు అనగా జాగర్లమూడి రామ్‌ప్రసాద్ గారు రెస్పాండెంట్ అయివున్నారు. మీకు కోర్టు వారు ఎన్నిమార్లు నోటీస్లు పంపినా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ది. **28-12-2023వ తేదీన మీరు గాని, లేక మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు** కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ సంజాయిషీ తెలుపుకొనగలరు. లేని ఎడల మీ పరోక్షంలో పై నెంబరు గల ఐ.ఎ. తీర్మానించబడును.

యస్.రఘురామ్
యమ్.ప్రభాకర్
పి.కె.డి.భవాని, అడ్వకేట్స్, ఏలూరు
సెల్: 8520811119, 9440114136

వేలం ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 55/2023 in
O.S. No. 172/2006

Between:
తిరుపతి నారాయణరావు -వాదులు
Vs
చిట్రోజు శ్రీరామమూర్తి వగైరా -ప్రతివాదులు

పై నెంబరు పిటిషనులో పిటిషనరు/ డిక్రీ హోల్డర్ తనకు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తము రెస్పాండెంట్లు/ జడ్జిమెంటు డెటార్లు పైన (ప్రతివాద్లు) పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు రెస్పాండెంట్లు/ జడ్జిమెంటు డెటార్లుకు చెందిన ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైన తెలిపిన కోర్టులో ది. **20-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 నిమిషములకు** బహిరంగముగా వేలము వేయుదురు. గాన కావలసినవారు వచ్చి కోర్టు వారి షరతులకు లోబడి పాడుకొనవలసినదిగా తెలియపరచడమైనది.

SCHEDULE

West Godavari District, Bhimavaram District Registrar Office, Attili Sub Registrar, Moyyeru Village, R.S. No. 162/1B, Block No.2, R.C.C. Building with Door No. 2-92/1, Upstair Building, Shops in Ground floor, Upstair Business and residence bearing Assessment No. 706 and thatched house bearing Door No. 2-92 in an extent of 96 1/4 Square yards within the boundaries.

EAST: Raja Veedhi - 40 feet. **SOUTH:** Eeedara Raman's wall - 20 feet 9 inches. **WEST:** Site of Chitroju Veera Brahman - 40 feet 6 inches. **NORTH:** R and B Road - 22 feet.

Within the boundaries with all exiting things and constructions with R.C.C. Building and thatched house with all existing things attached to it etc.,

Decree Holder Value is Rs.2,50,000/-
Judgement Debtor Value is Rs. Not given.
Ameen Value is Rs.15,00,000/-

తాడేపల్లిగూడెం **ధూళిపాళ సూర్య రామారావు**
తేది:01-12-2023 పిటిషనరు తరపు న్యాయవాది